BHARATH SAMACHAR DIGITAL

24, మే 2026, ఆదివారం భారత్ సమాచార్

జనగణన ప్రక్రియను పరిశీలించిన సబ్ కలెక్టర్



భారత్ సమాచార్.నెట్, నిజామాబాద్ జిల్లా: మెండోరా మండల కేంద్రంలో సాగుతున్న జనగణన (హౌస్ లిస్టింగ్) ప్రక్రియను సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవ్య శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్యూమరేటర్లు తప్పనిసరిగా క్యూఆర్ కోడ్ ఐడీ కార్డులు ధరించాలని ఆదేశించారు. సర్వేలో భాగంగా ఎస్సీ కాలనీలోని 43 ఇళ్లకు శౌచాలయాలు లేవని, వారు బహిరంగ విసర్జనకు వెళ్తున్నారని ఎన్యూమరేటర్లు తెలపడంతో.. సబ్ కలెక్టర్ సంబంధిత అధికారులపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు.

వేసవి తీవ్రత దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే నిర్వహించాలని సూచించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ ప్రక్రియలో ఏ ఒక్క ఇల్లూ తప్పిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ పరిశీలనలో మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మణ్, ప్రత్యేక అధికారి శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వేణుగోపాల చారి, గ్రామ సర్పంచ్ ముట్టడి ప్రమోద్ కుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar